క్లుప్తంగా

ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న సభ్యులు

కన్నాయిగూడెం : మండలంలోని ముప్పనపల్లికి చెందిన తిప్పనపల్లి వెంకటేశ్‌కు కడుపు నొప్పి రావడంతో హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే వెంకటేశ్‌ది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతలు సాయం చేయాలని కోరారు. వెంటనే ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు స్పందించి వెంకటేశ్ వైద్యఖర్చుల కోసం రూ.9,400ల ఆర్థిక సాయం చేశారు. తిప్పనపల్లి విజయ్, హరికృష్ణ, కిరణ్, ప్రవీణ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి


ఈశ్వర్ (ఫైల్)

కన్నాయిగూడెం : మండలంలోని ముప్పనపల్లికి చెందిన రైతు జనగాం ఈశ్వర్ (45) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. ఈశ్వర్ తనకు కడుపులో మంట వస్తుందని తెలపడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని ఆర్ఎంపీ వద్దకు తీసుకు వచ్చారు. వైద్యం చేస్తున్న క్రమంలో ఛాతిలో నొప్పి అధికమవుతుందని చెప్పాడు. ఈ క్రమంలో మాట్లాడుతూనే శ్వాస వదిలిపెట్టాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈశ్వర్‌కు భార్య లక్ష్మి, నలుగురు పిల్లలు ఉన్నారు. ఈశ్వర్ మరణంతో కుటుంబం రోడ్డున పడింది.

వివాహిత ఆత్మహత్య


కస్తూరి మృతదేహం

మంగపేట : మండలంలోని కమలాపురం పంచాయతీ పరిధిలో గోదావరి ఒడ్డు కాలనీకి చెందిన నున్న కస్తూరి (26) ఇంట్లో ఉరేసుకుని బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై టీవీఆర్ సూరీ కథనం ప్రకారం మృతురాలి భర్త నున్న నాగేశ్వరరావు సెంట్రింగ్ పనికి ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లికి వెళ్లాడు. ఇంటి పక్కన వారు సమాచారం ఇవ్వడంతో నాగేశ్వరరావు వచ్చి చూడగా ఇంటి ఎదుట రేకుల షెడ్డులో అనుమానాస్పద స్థితిలో తన భార్య ఉరేసుకుని మృతి చెంది ఉన్నట్లు తెలిపాడు. తన భార్య మృతిపై అనుమానం ఉందని నాగేశ్వర్‌రావు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

గుడుంబా పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు


పట్టుబడిన గుడుంబాను చూపుతున్న ఎస్సై

వాజేడు : ఇళ్లలో సోదాలు చేస్తుండగా నిషేధిత గుడుంబా పట్టుబడినట్లు, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పూసూరు గ్రామంలోని ఇళ్లల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. దన్నూరి దయాకర్ ఇంట్లో 12 లీటర్ల గుడుంబా, నల్లబోయిన భాస్కర్ ఇంట్లో 18 లీ టర్ల గుడుంబా దొరికినట్లు వెల్లడించారు. ఛ త్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి గుడుంబాను తీసుకు వచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారు. రూ.30వేల విలువ చేసే సారాను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

మల్హర్ : మండలంలోని తాడిచర్లకు చెందిన రేపాల పద్మ–హరీష్ దంపతులు గ్రామానికి చెందిన సాయివాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులకు బుధవారం నోట్‌బుక్స్ అందించారు. అదే పాఠశాలలో చదువుకున్న తమ కుమార్తె శ్రీజకు ఉద్యోగం రావడంతో బాసరలో పూజ చేయించిన నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. కరస్పాండెంట్ సంపత్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన

గోవిందరావుపేట : మండల పరిధిలోని దుంపెల్లిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నివారణపై వైజీఆర్ కేర్ సంస్థ లింక్ వర్కర్ టి.కిషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ఐవీ అంటువ్యాధి కాదని.. అంటించుకునే వ్యాధని అన్నారు. హెచ్ఐవీ వైరస్ నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ఉన్న అపోహలను ఆయన వివరించారు. ఎయిడ్స్ బాధితులను ముట్టుకున్న, కౌగిలించుకున్న హెచ్ఐవీ రాదన్నారు. ఎయిడ్స్ బాధితులను ఆదరించాలని.. వివక్ష చూపకూడదని తెలిపారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


మొగుళ్లపల్లి : అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ అవంతి


టేకుమట్ల : మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన

- ఐసీడీఎస్ సీడీపీఓ అవంతి

మొగుళ్లపల్లి : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ అవంతి సూచించారు. బుధవారం మండలంలోని పర్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు పుట్టబోయే పిల్లల కోసం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని , పౌష్టికాహారం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత, హెల్త్ సూపర్‌వైజర్ జమున, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవం

టేకుమట్ల : మండలంలోని రామకిష్టాపూర్(వి) అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన హాజరై మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, దాని వల్ల పుట్టిన, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు హేమలత, ఈర్ల పూర్ణిమ, రజిత, ఆయాలు సారమ్మ, రజిని, లావణ్య, ఆశ కార్యకర్తలు సునీత, పావని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి


సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న శ్రావణ్‌కుమార్

కాటారం : స్థానిక పంచాయితీ పరిధిలోని చెరువులను యథేచ్ఛగా కబ్జా చేసి నిర్మించిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన జక్కు శ్రావణ్‌కుమార్ బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. కాటారం పరిధిలోని చెరువు భూములను పలువురు ఆక్రమించుకొని అనేక నిర్మాణాలు చేపడుతున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలోని తిమ్మనకుంట చెరువు శిఖం భూమిని మినిస్టేడియం ఏర్పాటు కోసం డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీకి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మిని స్టేడియం ఏర్పాటు ఆదేశాలు జారీ నుంచి సుమారు 2 ఎకరాల స్థలం కబ్జాకు గురైందని ప్రస్తుతం మోఖపై మూడు ఎకరాల స్థలం కూడా లేదని శ్రావణ్‌కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. తిమ్మనకుంటలో ఆక్రమణలను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

మండల కమిటీ ఎన్నిక


దాసారపు రాజయ్య


బొమ్మ రాజమౌళి

చిట్యాల : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎ స్‌టీయూ టీ ఎస్ (స్టేట్ టీచ ర్స్ యూ నియన్–తెలంగాణ) మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆ ధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దాసారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా బొమ్మ రాజమౌళి, ఉపాధ్యక్షుడిగా మంగళంపల్లి చిరంజీవి, కార్యదర్శిగా ఏ.రాజును ఎన్నుకున్న ట్లు ఆయన తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ , గణేష్, నీలిమారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి


సభ్యత్వ నమోదు రశీదు అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

చిట్యాల : ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ములకల తిరుపతి రెడ్డి కోరారు. ఈసందర్భంగా బుధవారం మండల కేంద్రంతో పాటు చల్లగరిగ, జూకల్ తదితర గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే ఓపీఎస్‌ను అమలు చేయాలని పెండింగ్ డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరావిరెడ్డి, ఉపాధ్యక్షుడు గోపగాని భాస్కర్, బుర్ర సదయ్య, ఉపాధ్యాయులు మనోహర్, శ్రీరాం రఘుపతి, కానుగుల రఘుపతి, శ్రీనివాస్, సతీష్, మమత, సుధాకర్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

మిత్రుల చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

చిట్యాల : మండల కేంద్రానికి చెందిన బండి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా అతనితో 2002 బ్యాచ్ పదో తరగతి చదివిన మిత్రులంతా కలిసి బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యంతో పాటు రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బాల్య మిత్రులు తెలిపారు. మిత్రులు కట్కూరి నరేందర్, మేడిపల్లి శ్రీనివాస్, పుల్ల సతీష్, బుర్ర రఘు, ముసాపూరి కుమార్, యండి హైదర్, పాషా, మాడిశెట్టి తిరుపతి, పాసిగంటి రాజేందర్, ముసాపూరి రవీందర్, ఆకుల రాజు, ముసాపూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాల వద్ద అన్నదానం


కాటారం: గారెపల్లి లక్ష్మీదేవర ఆలయం వద్ద..


మల్హర్‌లో..

కాటారం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాల వద్ద బుధవారం పూజలు అందుకున్నారు. సబ్‌స్టేషన్‌పల్లిలోని వినాయక మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. గారెపల్లి లక్ష్మీదేవర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద కడారి మల్లయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కడారి రాజయ్య సుభద్ర, ఆదర్శనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో మాచెర్ల రాజేందర్, కడారి విక్రమ్, కడారి తేజ్‌కుమార్, ఆత్మకూరి కుమార్ యాదవ్, ఎడ్ల సతీశ్, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి 17వ వార్డులో సుభాష్ యూత్ వినాయక కమిటీ అధ్వర్యంలో సుభాష్‌కాలనీలో బుధవారం సామంతుల రోహిత్, రుత్విక్, నిర్మల కుటుంబ సభ్యులు మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చుక్క బాలరాజ్‌గౌడ్, కిషన్ ప్రసాద్, గణేష్, లక్కం వెంకటేశ్వర్లు, గాజె రాములు, గుర్రాల రామస్వామి, దశరథం పాల్గొన్నారు.

మల్హర్ : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు ఏఎమ్మార్ కార్యాలయం ఆవరణలో బుధవారం మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు కార్మికులు, సిబ్బందితో పాటు భక్తులకు అన్నదానం చేశారు. అలాగే తాడిచర్ల ఫ్రెండ్స్ గజానన మండలి వద్ద వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమ పూ జలు చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు.


ప్రత్యేక అలంకరణలో వినాయకుడి విగ్రహం

ప్రత్యేక అలంకరణలో గణనాథుడు..

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు మండలంలోని తాడిచర్ల వేంకటేశ్వర ఆలయంలోని వినాయకునికి తీరొక్క రంగుల వస్త్రాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

‘అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు’

ఎస్ఎస్‌తాడ్వాయి : అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి గొత్తికోయలకు సూచించారు. బుధవారం మండలంలోని కొంపర్తి, జలగలంచ గొత్తికోయ గూడెంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గూడెంలోని గొత్తికోయల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టవ్యతిరేక పనులకు పాల్పడొద్దని హెచ్చరించారు. అడవిలోని చెట్లను నరకుండా కాపాడాలని సూచించారు. అనుమానితులు గూడెంలోకి వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఇందిరానగర్ పాఠశాల విద్యార్థులకు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి జీకే బుక్స్ అందజేశారు. చిన్నతనం నుంచే పోటీ పరీక్షలకు జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈసందర్భంగా సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు.

మద్యం తాగి వాహనం నడపొద్దు

- ఆటోల టాప్‌కు నంబర్ వేసుకోవాలి
- సీఐ నరేష్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నరేష్‌కుమార్

భూపాలపల్లి అర్బన్ : భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోల టాప్‌లకు నంబర్ వేసుకోవాలని సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనం నడపొద్దన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు. ప్రతి ఆటో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని నంబర్ వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి


సభలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

వాజేడు : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెవరేర్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జాన్‌వెస్లీ అన్నారు. మండల పరిధిలోని గుడిసెల కేంద్రం వద్ద ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసి ఏడాది పూర్తి అయినందున బుధవారం వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభకు జాన్‌వెస్లీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం అన్నారు. కనీస సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వాలు ప్రజలను నిత్యం మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఆ దిశగా ఆలోచన చేయడం లేదని విమర్శించారు. సూడి కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, సాంబశివ, దావూద్, రఘుపతిరావు, దామోదర్, దేవయ్య, కృష్ణబాబు, ముత్తయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోవాలి

ఎస్ఎస్‌తాడ్వాయి : విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు ఈనెల 15 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తాడ్వాయి ఇన్‌చార్జ్ ఏఈ జ్ఞానేశ్వర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు ప్రభుత్వం తక్కువ ఖర్చుతో మీటర్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. మీటర్లు లేని పేద కుటుంబాలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీటర్ ఏర్పాటు చేసుకున్న వారు త్వరలో మళ్లీ నిర్వహించనున్న ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే ఉచిత గృహజ్యోతి సబ్సిడీ పొందవచ్చని ఆయన అన్నారు. రూ.938 చెల్లించడంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను రశీదు, ఆధార్ కార్డు, పాస్ ఫొటో, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జత చేసి సంబంధిత విద్యుత్ లైన్‌మన్‌కు అందించాలన్నారు.

‘ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడి సరికాదు’


నిరసన తెలుపుతున్న గ్రామీణ వైద్యులు

గోవిందరావుపేట : ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులకు నిరసనగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల ఆర్ఎంపీ, పీఎంపీ ఆదరణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయొద్దని టీజీఎంసీ, ఐఎంఏ చేస్తున్న దాడులకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్య వ్యవస్థను రద్దు చేయాలని కొంతమంది కార్పొరేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై గ్రామీణ వైద్యులపై దాడులు చేస్తున్నారని, ఇది సరికాదని విమర్శించారు. ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు బొబ్బ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేష్, ఉపాధ్యక్షుడు బర్రి శ్యాంబాబు, కోశాధికారి అనుప రాజేందర్, గౌరవ అధ్యక్షుడు యానాల వెంకట్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు పెండెం హేమాద్రి, సభ్యులు ఐలయ్య, శివ మోహన్ రావు, వేముల కర్ణాకర్, సాంబయ్య, వేణుగోపాల్ స్వామి, వెంకన్న, రమేష్, శివ, నాగారాజు, లక్ష్మణ్, శ్రావణ్, విజయ్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.

ఎల్‌టీఆర్ కేసు నమోదు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న బాధ్యులు

వాజేడు : భూ బదలాయింపు ద్వారా అక్రమ పట్టాలు పొందిన వలస గిరిజనేతరులపై ఎల్‌టీఆర్ కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహమూర్తి మాట్లాడారు. మండలంలో వలస గిరిజనేతరులకు అక్రమంగా భూమి పట్టాలు జారీచేసినట్లు ఆరోపించారు. 1/70 చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత గిరిజనేతరులకు పట్టా పాస్‌పుస్తకాలు చేయడం నేరమని సెటిల్ మెంట్ పట్టాలను ఆధారం చేసుకొని సరైంది కాదన్నారు. మొడెం నాగరాజు, పర్సిక రామకృష్ణ, కొర్స సంపత్ ఉన్నారు.

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

- ఎంపీడీఓ అనిత


సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు

టేకుమట్ల : నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని ఎంపీడీఓ అనిత తెలిపారు. ఈసందర్భంగా బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ అనిత హాజరయ్యారు. ముందుగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలాలకు వచ్చేది పేద విద్యార్థులేనని వారిని ఆదర్శ పౌరులుగా తీర్చాదిద్దాలని కోరారు. గతంలో నేను కూడా ఉపాధ్యాయ వృత్తి నుంచే వచ్చానని తెలిపారు. అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్ మంద శ్రీనివాస్ మాట్లాడుతూ భారత్‌ను విశ్వ గురువుగా నిలపాలని కోరారు. ఉపాధ్యాయులే నేటి తరానికి దిక్సూచి అని అన్నారు. కార్యక్రమంలో ములకల్ల తిరుపతి, వెంకటరామిరెడ్డి , ఎంఈఓ రఘుపతి, ఉపాధ్యాయులు కొట్టె ప్రసాద్, గంపల స్వామి, కుడికాల శ్రీనివాస్, బుర్ర సదయ్య, రమేష్, శంకర్‌రావు, రఘుపతి, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీఓ అనిత అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆర్థిక అక్షరాస్యత, మహిళా సాధికారతపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పీఎంఈజీపీ పథకంలో పాడిగేదెలు, పెరటి కోళ్ల పెంపకం వంటి వాటితో ఉపాధితో పాటు ఆర్థిక సుస్థిరతను సాధించవచ్చని అన్నారు. అనంతరం వెటర్నరీ అసిస్టెంట్ రాకేష్ మాట్లాడుతూ పాడి గేదెలను ఫీడింగ్ చేసే పద్ధతి, నాటు కోళ్ల పెంపకంలో పాటించాల్సిన మెళకువలు, వైద్యం పలు సలహాలు ఇస్తామన్నారు. అన్ని రకాల వ్యాధుల నుంచి పశువులు, కోళ్లను రక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాములు, డీపీఎం ఐబీ సోమయ్య, రవి, ఏపీఎం శ్రీనివాస్, ఎంపీఓ సురేష్, సీసీలు రాజేందర్, స్వాతితో పాటు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ అనిత

బాధిత కుటుంబాలకు పరామర్శ

ములుగు రూరల్ : మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ పరిధి అంబేడ్కర్ నగర్‌కు చెందిన తరాల కళమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబ సభ్యులను మహాజన గుడిసెవాసుల సంఘం నాయకుడు నెమలి నర్సయ్య బుధవారం పరామర్శించి, 50 కేజీల బియ్యం అందించారు. లూకాస్ మాల, నాంపల్లి స్వామి, భద్రయ్య, మమత, కుమార్‌యాదవ్, సర్వర్, తదితరులు ఉన్నారు.

దేవగిరిపట్నంలో..

మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన వాంకుడోత్ జవహర్‌లాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. ఈ మేరకు జవహర్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎంపీటీసీ రాందాస్, నాయకులు ఉన్నారు.